దైవజ్ఞ శ్రీ పి. గిరిరాజు సిద్ధాంతి M.A., (Astrology) M.A., (Eng. Litt)
డా॥ పి. అరవింద్ M.A., (Astrology) గార్లచే గణించబడిన
ఓం శ్రీ పరాశర జ్యోతిష్య వాస్తు నిలయం వారి 2016-2017



శ్రీ పి. గిరిరాజు సిద్ధాంతి
M.A., (Astrology) M.A., (Eng. Litt)

" శ్రీ దుర్ముఖి నామ సం॥ర రాశి ఫలితాలు "
మీకు ఉచితంగా అందిస్తున్న వారు
www.oursubhakaryam.com



డా॥ పి. అరవింద్
M.A., (Astrology)



# 2016-2017 శ్రీ దుర్ముఖి నామ సంవత్సర కర్కాటకరాశి రాశి ఫలితాలు



**ఆదాయం:08 రాజపూజ్యం : 03 వ్యయం :11 అవమానం : 03**

మీ జన్మనక్షత్రం పునర్వసు 4 పా॥ పుష్యమి 1,2,3,4 పా॥ ఆశ్లేష 1,2,3,4 పా॥లలో ఒకటి అయిన మీది కర్కాటక రాశి

మీ పేరులోని మొదటి అక్షరం “హే,హు,హే,హొ,డా,డీ,డూ,డే,డో” అను అక్షరములలో ఒకటి అయినచో మీది కర్కాటకరాశి

కర్కాటక రాశి వారికి గురువు ఈ సంవత్సరం అంతయూ చక్కటి ఫలితములను కలిగించును. మిక్కిలి ధన భాగ్యమును కలిగించును. సోదరి సోదర వర్గం వారి వలన లాభపడుదురు.

సంవత్సర ప్రారంభం నుండి 26-1-2017 వరకూ శని చక్కటి ధనాదాయం కలిగించును. సంతాన లేమి దంపతుల సంతాన ప్రయత్నాలు చక్కటి సంతతిని కలిగించును. నల్ల నేలలు, నల్లని వస్త్రములు, నల్లని ధాన్యములు లాభములు కలిగించును. 26-1-2017 తదుపరి శని అంతగా యోగించడు. స్వల్ప ఆర్ధిక సమస్యలు, ఆరోగ్య సమస్యలు ఏర్పరచును.

ఈ దుర్మిఖి నామ సంవత్సరం అంతయూ కర్కాటకరాశి వారికి రాహువు యోగించడు. విశేషమైన ఖర్చులను కలిగించును. కేతువు కూడా యోగించడు. వ్యవహారపు సమస్యలను, విద్యా విఘ్నములను కలిగించును. శారీరక శ్రమ అధికమగును.

**దోషములు – శాంతులు :**

➪ పేర్కొనదగిన శాంతులు ఏమియూ లేవు.

**1. చైత్రమాసం : (8 ఏప్రియల్ 2016 నుండి 6 మే 2016 వరకూ)**

ఈ మాసంలో కార్యదక్షత పెరుగును. కొత్త జీవన మార్గములు ఏర్పడును. చక్కటి బంధుమిత్రుల సహకారం పొందెదురు. వ్యాపార రంగంలోని వారికి ఈ మాసం అతి చక్కటి లాభమును కలిగించును. దూరప్రాంత వ్యక్తుల పరిచయం వలన లాభములు ఏర్పడును. ప్రేమ వ్యవహారములకు, వివాహ ప్రయత్నాలకు ఈ మాసం చక్కటి కాలం.

ఈ మాసంలో పునర్వసు నక్షత్రీకులకు ఏప్రియల్ 13, 16, 24 తేదీలు మంచివి కావు. పుష్యమీ నక్షత్రీకులకు ఏప్రియల్ 12, 17, 21 తేదీలు మంచివి కావు. ఆశ్లేషా నక్షత్రీకులకు ఏప్రియల్ 11, 13, 18, 28 తేదీలు మంచివి కావు.

**2. వైశాఖమాసం : (7 మే 2016 నుండి 5 జూన్ 2016 వరకూ)**

ఈ మాసంలో మిశ్రమ ఫలితాలు ఏర్పడును. మాసమంతయూ మధ్య మధ్య లాభములు, మధ్య మధ్య నష్టములను పొందెదురు. మిత్రవర్గం పెరుగును. జీవిత భాగస్వామితో విభేదములు ఏర్పడును. ఊహించని వ్యయము వలన స్వల్పకాలిక ఋణములు తీసుకొందురు. సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకొనుట మంచిది కాదు.

ఈ మాసంలో పునర్వసు నక్షత్రీకులకు మే 11, 13, 21 తేదీలు మంచివి కావు. పుష్యమీ నక్షత్రీకులకు మే 9, 14, 28 తేదీలు మంచివి కావు. ఆశ్లేషా నక్షత్రీకులకు మే 8, 10, 15, 25 తేదీలు మంచివి కావు.

**3. జ్యేష్ఠమాసం : (6 జూన్ 2016 నుండి 4 జూలై 2016 వరకూ)**

వివాహ ప్రయత్నములు లాభించును. కొత్తగా కుటుంబ బాధ్యతలు ఏర్పడును. కళారంగం వైపు ఆసక్తి పెరుగును. వ్యాపార వృత్తి జీవనం వారికి అనువైన కాలం. ఆదాయం పెరుగును. చక్కటి కుటుంబ వాతావరణం ఏర్పడును. మాసాంతంలో కొద్దిపాటి అనారోగ్యత

C Copy rights reserved with www.oursubhakaryam.com
We can provide your horoscope as a "Horoscope prediction Book". It's not a computerized print out. It will be calculated & written manually along with having phone conversation with sri sidhanthi garu for doubts clarification. You can contact us for vaastu analysis reports, for match compatibility reports, personalized subha muhurtams. We can suggest & perform astrological remedial procedures in a proper way for all kind of jataka doshams. For more details mail to oursubhakaryam@yahoo.com or visit www.oursubhakaryam.com

బాధించును.

ఈ మాసంలో పునర్వసు నక్షత్రికులకు జూన్ 7, 9, 17 తేదీలు మంచివి కావు. పుష్యమీ నక్షత్రికులకు జూన్ 6, 10, 15, 24 తేదీలు మంచివి కావు. ఆశ్లేషా నక్షత్రికులకు జూన్ 11, 16, 21 తేదీలు మంచివి కావు.

**4. ఆషాఢమాసం : (5 జూలై 2016 నుండి 2 ఆగష్టు 2016 వరకూ)**

ఈ మాసంలో దూరప్రాంత ప్రయాణాలు చేయుదురు. ఉన్నత వర్గముల స్నేహం, వారి వలన అభివృద్ధి ఏర్పడును. మాతృ వర్గీయుల ఆరోగ్య సంబంధ విషయాలు ఆందోళన కలిగించును. పుణ్యక్షేత్ర సందర్శన చేయుదురు. ఉద్యోగ జీవనంలో రోజూ వారి శ్రమ అధికమగును. సంతాన సంబంధ విషయాలలో అనుకూలత ఉండును.

ఈ మాసంలో పునర్వసు నక్షత్రికులకు జూలై 5, 7, 14 మరియు ఆగష్టు 2 తేదీలు మంచివి కావు. పుష్యమీ నక్షత్రికులకు జూలై 8, 12, 22 తేదీలు మంచివి కావు. ఆశ్లేషా నక్షత్రికులకు జూలై 9, 13, 18 తేదీలు మంచివి కావు.

**5. శ్రావణమాసం : (3 ఆగష్టు 2016 నుండి 1 సెప్టెంబరు 2016 వరకూ)**

ఈ మాసంలో విదేశీ సంబంధ ప్రయత్నాలు, స్థాన చలనమునకు సంబంధించిన ఆలోచనలు లాభించును. సమాజంలో గౌరవం పెరుగును. అనుభవజ్ఞుల వద్ద ప్రాపకం సంపాదించెదరు. వారి వలన చక్కటి వృద్ధి పొందెదురు. జీవన ప్రమాణములు పెరుగును. ఆదాయం బాగుండును.

ఈ మాసంలో పునర్వసు నక్షత్రికులకు ఆగష్టు 11, 28 తేదీలు మంచివి కావు. పుష్యమీ నక్షత్రికులకు ఆగష్టు 4, 8, 18 తేదీలు మంచివి కావు. ఆశ్లేషా నక్షత్రికులకు ఆగష్టు 5, 10, 15, 19 తేదీలు మంచివి కావు.

**6. భాద్రపదమాసం : (2 సెప్టెంబరు 2016 నుండి 30 సెప్టెంబరు 2016 వరకూ)**

ఈ మాసంలో అర్ధాంతరంగా నిలిపివేయబడ్డ గత కాలపు కార్యములు తిరిగి ప్రారంభించుటకు అనుకూలమైన పరిస్థితులు ఏర్పడును. సొంత గృహ ప్రయత్నములు లాభించును. కుటుంబ సభ్యుల కలయిక వలన ఆహ్లాదకర వాతావరణం ఏర్పడును. ధనాదాయం పెరుగుట లేదా వారసత్వ లాభములు కలుగుట జరుగును.

ఈ మాసంలో పునర్వసు నక్షత్రికులకు సెప్టెంబరు 7, 27 తేదీలు మంచివి కావు. పుష్యమీ నక్షత్రికులకు సెప్టెంబరు 14, 19, 23 తేదీలు మంచివి కావు. ఆశ్లేషా నక్షత్రికులకు సెప్టెంబరు 2, 6, 11, 15 తేదీలు మంచివి కావు.

**7. ఆశ్వీయుజమాసం : (1 అక్టోబరు 2016 నుండి 30 అక్టోబరు 2016 వరకూ)**

ఈ మాసంలో స్త్రీ సంబంధ విషయాలలో ఆందోళన వెంటాడును. తగవులు ఏర్పడును. చేపట్టిన పనులను మధ్యలోనే విడిచివేయుదురు. తొందరపాటు నిర్ణయాలు తీసుకొను అవకాశం కలదు. జాగ్రత్త అవసరం. ధనవ్యయం అధికంగా ఉండును. సుఖవ్యాధులు బాధించు అవకాశం కలదు. వైద్య పరమైన ఖర్చులు అధికంగా ఏర్పడును.

ఈ మాసంలో పునర్వసు నక్షత్రికులకు అక్టోబరు 4, 22, 27 తేదీలు మంచివి కావు. పుష్యమీ నక్షత్రికులకు అక్టోబరు 2, 12, 16 తేదీలు మంచివి కావు. ఆశ్లేషా నక్షత్రికులకు అక్టోబరు 9, 13, 19, 21 తేదీలు మంచివి కావు.

**8. కార్తీకమాసం : (31 అక్టోబరు 2016 నుండి 29 నవంబరు 2016 వరకూ)**

ఈ మాసంలో ఉద్యోగ వ్యాపార రంగంలోని వారికి మంచి ఫలితాలు ఏర్పడును. ఆశించిన ఉన్నతిని పొందెదురు. చక్కటి మానసిక ప్రశాంతత ఏర్పడును. ఆధ్యాత్మిక భావములు ఆకర్షించును. సంతానం వలన చక్కటి సౌఖ్యత పొందెదురు. నూతన వస్తువుల


C Copy rights reserved with www.oursubhakaryam.com

We can provide your horoscope as a "Horoscope prediction Book". It's not a computerized print out. It will be calculated & written manually along with having phone conversation with sri sidhanthi garu for doubts clarification. You can contact us for vaastu analysis reports, for match compatibility reports, personalized subha muhurtams. We can suggest & perform astrological remedial procedures in a proper way for all kind of jataka doshams. For more details mail to oursubhakaryam@yahoo.com or visit www.oursubhakaryam.com



శ్రీ పి. గిరిరాజు సిద్ధాంతి
M.A., (Astrology) M.A., (Eng. Litt)



డా॥ పి. అరవింద్
M.A., (Astrology)



ప్రవేశం జరుగును.

ఈ మాసంలో పునర్వసు నక్షత్రీకులకు నవంబరు 18, 20, 29 తేదీలు మంచివి కావు. పుష్యమీ నక్షత్రీకులకు నవంబర్ 8, 13, 16 తేదీలు మంచివి కావు. ఆశ్లేషా నక్షత్రీకులకు నవంబరు 5, 9, 15, 17 తేదీలు మంచివి కావు.

**9. మార్గశిరమాసం : (30 నవంబరు 2016 నుండి 29 డిశెంబరు 2016 వరకూ)**

కుటుంబ సభ్యుల మధ్య తగాదాలను పరిష్కరించెదరు. భవిష్యత్ నిర్ణయాలను తీసుకొనుటకు ఇది మంచి కాలం. విలాసయాత్రలు చేయుదురు. మీలోని సృజనాత్మకతకు గుర్తింపు లభించును. కుటుంబంలో మీ ప్రాధాన్యత పెరుగును. ఆదాయ వ్యయములు సమానముగా ఉండును.

ఈ మాసంలో పునర్వసు నక్షత్రీకులకు డిశెంబరు 16, 18, 25 తేదీలు మంచివి కావు. పుష్యమీ నక్షత్రీకులకు డిశెంబరు 10, 14, 19, 23 తేదీలు మంచివి కావు. ఆశ్లేషా నక్షత్రీకులకు డిశెంబరు 2, 7, 13, 15 తేదీలు మంచివి కావు.

**10. పుష్యమాసం : (30 డిశెంబరు 2016 నుండి 28 జనవరి 2017 వరకూ)**

ఈ మాసం అంత మంచి ఫలితములను కలిగించదు. కుటుంబ సభ్యుల ఆరోగ్య సమస్యలు ఆందోళన కలిగించును. భావవక్తీకరణలో సమస్యలు, అపవాదులు ఏర్పడును. ముఖ్య సమాచారం అందడంలో జాప్యం జరుగును. భాగస్వామ్య వ్యవహారములకు, హామీలకు ఇది మంచి సమయంకాదు. వ్యయం అధికంగా ఉండును.

ఈ మాసంలో పునర్వసు నక్షత్రీకులకు జనవరి 12, 14, 15 తేదీలు మంచివి కావు. పుష్యమీ నక్షత్రీకులకు జనవరి 2, 7, 10, 15 తేదీలు మంచివి కావు. ఆశ్లేషా నక్షత్రీకులకు డిశెంబరు 31, జనవరి 3, 11, 16 తేదీలు మంచివి కావు.

**11. మాఘమాసం : (29 జనవరి 2017 నుండి 26 ఫిబ్రవరి 2017 వరకూ)**

ఈ మాసంలో జీవిత భాగస్వామి సంబంధిత విషయాలలో చక్కటి సఖ్యత పొందెదురు. ఓర్పును ప్రదర్శించవలసి వచ్చును. గృహ అవసరాలు పెరుగును. ఆదాయం సామాన్యంగా ఉండును. స్పెక్యులేషన్ లాభించదు. ఆధునిక పరికరములు సమకూర్చుకొందురు.

ఈ మాసంలో పునర్వసు నక్షత్రీకులకు ఫిబ్రవరి 8, 10, 18 తేదీలు మంచివి కావు. పుష్యమీ నక్షత్రీకులకు జనవరి 29, ఫిబ్రవరి 3, 7, 15 తేదీలు మంచివి కావు. ఆశ్లేషా నక్షత్రీకులకు జనవరి 30, ఫిబ్రవరి 5, 17, 22 తేదీలు మంచివి కావు.

**12. ఫాల్గుణమాసం : (27 ఫిబ్రవరి 2017 నుండి 28 మార్చి 2017 వరకూ)**

అన్ని రకముల సమస్యల నుండి ఉపశమనం పొందెదురు. ఉన్నతాధికారుల మన్ననలు లభించును. కొత్త అనుభవములు ఏర్పడును. పరిశోధనలు, వస్త్రరంగంలోని వారికి లాభించును. ఆదాయం బాగుండును. ప్రతిభావంతులతో పరిచయాలు మీ దృక్పధాన్ని మార్చును. శ్రమ తగ్గి, విశ్రాంతి లభించును.

ఈ మాసంలో పునర్వసు నక్షత్రీకులకు మార్చి 8, 10, 19 తేదీలు మంచివి కావు. పుష్యమీ నక్షత్రీకులకు మార్చి 2, 6, 11 తేదీలు మంచివి కావు. ఆశ్లేషా నక్షత్రీకులకు ఫిబ్రవరి 27, మార్చి 7, 12, 21 తేదీలు మంచివి కావు.

**శుభం**

C Copy rights reserved with www.oursubhakaryam.com
We can provide your horoscope as a "Horoscope prediction Book". It's not a computerized print out. It will be calculated & written manually along with having phone conversation with sri sidhanthi garu for doubts clarification. You can contact us for vaastu analysis reports, for match compatibility reports, personalized subha muhurtams. We can suggest & perform astrological remedial procedures in a proper way for all kind of jataka doshams. For more details mail to oursubhakaryam@yahoo.com or visit www.oursubhakaryam.com